కోగ్దూర్‌లో వైద్య శిబిరం

బేల, ఆగస్టు 12: కోగ్దూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది బాషీద్ ఖాన్ రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

బోథ్, ఆగస్టు 12 : బోథ్‌లో ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మున్సిఫ్, మాజీ నాయకులు బీ గోవర్ధన్, నరేశ్, ఆమేర్, ముక్రమ్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

బోథ్, ఆగస్టు 12: బోథ్‌కు చెందిన సిరిపురం నవీన్ వెన్నుపూసకు సంబంధించి వ్యాధితో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేరారు. మెరుగైన చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ రూ.5లక్షల విలువ గల ఎల్ఓసీ మంజూరు చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతి నిధి పసుల చంటి నిమ్స్‌కు వెళ్లి సిరిపురం నవీన్‌కుమార్‌కు చెక్కు అందజేశారు. వ్యాధి తీవ్రతను బట్టి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

గుడిహత్నూర్, ఆగస్టు 12 : విజయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సభావత్ శ్రీనివాస్ నాయక్ జన్మదినం సందర్భంగా గుడిహత్నూర్‌లో సభ్యులు సోమవారం మహిళ వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరి వినోద్, సభ్యులు రాజన్న, బాపురావ్, ఫిరోజ్, మధుకర్ కరాడ్, అక్బర్‌ఖాన్, షేక్ ఫిరోజ్, సునీల్, అనిల్ పాల్గొన్నారు.

స్కావెంజర్‌కు దుస్తులు అందజేత

గుడిహత్నూర్, ఆగస్టు 12 : గుడిహత్నూర్ మండలం సీతాగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్‌గా పని చేస్తున్న సిడాం లచ్చుపటేల్‌కు గ్రామానికి చెందిన విశ్రాంత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య రెండు జతల దుస్తులు అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఉద్దవ్ రావ్ అతడికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగస్తుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

ఉట్నూర్, ఆగస్టు 12 : సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు ధరమ్‌సింగ్, ప్రవీణ్, బీర్షావ్, ఇంద్రు, అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కార్యాలయంలో మృతి చెందిన ఉద్యోగుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు.

ఉపాధ్యాయుల బదిలీలు ఆఫ్‌లైన్‌లో చేయాలి

ఉట్నూర్, ఆగస్టు 12 : గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల బదిలీలు ఆఫ్‌లైన్‌లో చేయాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాదవ్ కపిల్ కుమార్ సోమవారం గిరిజన సంక్షేమ శాఖ డీఎస్ఎస్ భవన్‌లో ఏడీ సర్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చారు. అలాగే పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మంత్రికి వినతి

ఉట్నూర్, ఆగస్టు 12 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వార్ధా నియోజకవర్గంలో ప్రచారం చేయుటకు ములుగు నుంచి బయలుదేరిన మంత్రి సీతక్కకు ఉట్నూర్‌లోని రాంజీగోండ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మ డి జిల్లాలోని సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో వన మహోత్సవం

ఉట్నూర్, ఆగస్టు 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వన మహోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, అధ్యాపకులు, ప్రోగ్రాం అధికారి లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు పునఃప్రారంభించాలి

బోథ్, ఆగస్టు 12:ః బోథ్‌కు అంతర్రాష్ట్ర బస్సులు నిలిపివేయడం జరిగిందని, ఆ బస్సును పునఃప్రారంభించాలని సోమవారం మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ నిర్మల్ ఆర్టీసీ డీఎంకు వినతి పత్రం ఇచ్చారు. బోథ్ నుంచి నిర్మల్ వైపు ఉదయం బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాఖీ పౌర్ణమికి బోథ్ నుంచి నిర్మల్‌కు బస్సు సర్వీసులు పెంచాలని కోరారు. ఇక్కడ రాజేశ్, విశాల్, రాజు, రంజిత్ ఉన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

భీంపూర్, ఆగస్టు 12 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జైనథ్ సీఐ సాయినాథ్ కోరారు. వాట్సాప్‌లో వచ్చే అనవసరమైన లింకులు ఓపెన్ చేయవద్దని గుర్తు చేశారు. సైబర్ నేరగాళ్లు హ్యాపీ ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా క్యాష్ రివార్డ్స్ వచ్చాయంటూ లింక్స్ వస్తే క్లిక్ చేసి ఓపెన్ చేయవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

వీవీలను నియమించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 12 : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలో వీవీ(విద్యావలంటీర్లను) ప్రభుత్వం నియమించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణా రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నారాయణ పేట్, వికారాబాద్ జిల్లాలకు మాత్రమే వీవీలను నియమించుకునే అవకాశం కల్పించిందని దీనిని అన్ని జిల్లాలకు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భూమన్న, లక్ష్మణ్, నాగేందర్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 12 : మండలంలోని లాల్ టెక్డి గిరిజన గురుకుల ఆదర్శ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం స్పాట్ అడ్మిషన్లకు కౌన్సెలింగ్ నిర్వహించామని ప్రిన్సిపాల్ యాకూబ్ అన్నారు. కౌన్సెలింగ్‌లో ఏడుగురు విద్యార్థులకు అడ్మిషన్ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వెంగ్వాపేట్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

సోన్, ఆగస్టు 12: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామాభివృద్ధి కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాడారపు భూమన్న, ఉపాధ్యక్షుడిగా మైల ముత్యం, క్యాషియర్‌గా గడ్డం చిన్నయ్య, రైటర్‌గా ధనుంజయ, సభ్యులను ఎన్నుకున్నారు.

• ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

తాంసి ప్రాథమిక పాఠశాల పక్కన ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ పిచ్చి మొక్కల తీగలతో ప్రమాదకరంగా స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్

ఆదిలాబాద్ జిల్లా తాంసిలోని ప్రాథమిక పాఠశాల ఎదుట, ఇండ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. తాంసి శివారు పొలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగిస్తోంది. పంట పొలాల్లో వంగిన స్తంభాలు వేలాడుతున్న విద్యుత్ తీగలతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు. –తాంసి, ఆగస్టు 12

వైరు దొంగతనం చేసిన నిందితుడి రిమాండ్

లక్ష్మణచాంద, ఆగష్టు 12 : మద్యానికి, జల్సాలకు అలవాటుపడి దొంగతనం చేసి సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో వైరును దొంగతనం చేసిన నిందితుడిని సోమవారం పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. సీఐ నవీన్ కుమార్ వివరాల ప్రకారం.. చామన్‌పెల్లి గ్రామానికి చెందిన లోకిని వరుణ్ కుమార్ మద్యానికి, జల్సాలకు అలవాటు పడ్డాడు. దొంగతనంతో సులభంగా డబ్బులు సంపాదించవచ్చని భావించిన ఆయన పక్క గ్రామమైన మాచాపూర్ శివారులో గోదావరి నది ఒడ్డున ఉన్న బోరుబావి మోటర్ యొక్క స్టటర్ నుంచి కరెంట్ స్తంభానికి ఉన్న వైరును ఈ నెల 10వ తేదీన రాత్రి సమయంలో కట్‌చేసి దొంగలించాడు. దొంగలించిన వైరును నిర్మల్‌లోని పాత ఇనుపసామాను దుకాణంలో అమ్మాడు. రైతుల నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు వైరు దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన స్క్రూడ్రైవర్, కత్తిని, దొంగలించిన వైరును పోలీసులు నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ సుమలత, పోలీసు సిబ్బందిని ఎస్పీ జానకిశర్మిల, డీఎస్పీ గంగారెడ్డి, సీఐ నవీన్ కుమార్ అభినందించారు.

రిమాండ్‌ను చూపుతున్న సీఐ నవీన్ కుమార్

కంది శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

ఎదులాపురం, ఆగస్టు 12 : రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ స్థలంలో భూములను రైతులను ఎమ్మెల్యే పాయల్ శంకర్ బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ మండలాధ్యక్షుడు కుంచెట్టి సంతోష్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాస్తవానికి ధర నిర్ణయించేది ప్రభుత్వం, అధికారులు అంతేకాని ఈ ధర విషయంలో ఎమ్మెల్యే పాత్ర ఏమాత్రం ఉండదని ఇంకిత జ్ఞానం కూడా లేదన్నారు. అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రైతులకు అధిక ధర ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. అంతేకాని ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే ఖబర్దార్‌ని హెచ్చరించారు. వెంటనే ఎమ్మెల్యేకు క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని ఫక్షంలో రైతులతో కలిసి ప్రజాభవన్‌ను ముట్టడిస్తామన్నారు. సమావేశంలోకిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దయాకర్, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

నిర్మల్ అర్బన్, ఆగస్టు 12: ఒలింపిక్ క్రీడలను పురస్కరించుకుని నిర్మల్ జిల్లాలో యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో జూలై 30వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి ఆన్‌లైన్ క్విజ్ (ఒలింపిక్‌లో భారత దేశం) అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సన్మానించారు. ప్రథమ బహుమతి రాథోడ్ ఈశ్వర్, ద్వితీయ బహుమతి సుజల, తృతీయ బహుమతి దీక్షితకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తే పీడీ యాక్టు కేసులు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 12 : గంజాయి విక్రయించిన వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. నిర్మల్‌లో గంజాయి అమ్ముతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సోమవారం నిర్మల్‌లోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మల్‌లోని సరద్‌మహల్‌కు చెందిన సయ్యద్ అహ్మద్ ప్లాస్టిక్ కవర్లలో విడి గంజాయిని కస్టమర్లకు అమ్ముతుంటాడు. ఈ క్రమంలో 450 గ్రాముల గంజాయి అమ్ముతుండగా ముందస్తు సమాచారం మేరకు పోలీసులు అతడిని పట్టుకుని విచారించారు. సయ్యద్ అహ్మద్ అనే వ్యక్తి ముక్తార్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపాడు. బస్టాండ్ వెనుక వైపు ఉన్న విశ్వనాథ్‌పేట్ కాలనీకి చెందిన అబ్దుల్ ముక్తార్‌ను పట్టుకుని అతని వద్ద నుండి 1100 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. ఇతడిని విచారించగా మహారాష్ట్రలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు తెలుపగా అట్టి వ్యక్తి పట్టుకునేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇద్దరి వద్ద నుండి 1.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా గంజాయి అమ్మితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సోన్, ఆగస్టు 12: నిర్మల్ మండలం రత్నాపూర్‌కాండ్లీ గ్రామ బస్టాండు షెల్టర్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం సోమవారం లభించినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం... మృతుడి వయస్సు 35–40 మధ్య ఉంటుందని, అతని వద్ద నల్లటి బ్లాంకెట్‌తో పాటు బట్టల సంచి ఉంది. అతని శరీరంపై తెలుపు రంగు ఫుల్ షర్ట్, నీలిరంగు ఫుల్ డ్రాయర్ ధరించి ఉన్నాడు. గుర్తు పట్టిన వారు ఎవరైనా నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకులకు గాయాలు

నార్నూర్, ఆగస్టు 12 : మండలంలోని తాడిహత్నూర్ గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఫిరోజ్ ఖాన్, నాయకుడు సుల్తాన్‌ఖాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబీకులు సంఘటన స్థలానికి చేరుకుని వారిని మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తాడిహత్నూర్ నుంచి ఉట్నూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అర్‌అండ్‌బీ అధికారులు స్పందించి బీటీరోడ్డు పనులు చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

వ్యక్తి అదృశ్యం

ఎదులాపురం, ఆగస్టు 12: ఆదిలాబాద్ పట్టణంలోని తాటిగూడ కాలనీకి చెందిన అడెపు శంకర్(47) ఆదివారం నుంచి అదృశ్యమైనట్లు టూటౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు. మార్కెట్‌లో కూరగాయలు అమ్ముతూ ఉండేవాడు. ఎప్పటిలాగే కూరగాయలని విక్రయించడానికి వెళ్లగా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబీకులు చుట్టుపక్కల, బంధువుల ఇండ్లకు వెతికిన ఆచూకీ లభించలేదు. దీంతో శంకర్ తండ్రి రాజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కలెక్టర్‌కు వినతి

ఎదులాపురం, ఆగస్టు 12: విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సమస్యలు పరిష్కరించాలని సంఘం నాయకులు సోమవారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు సామాన్‌పెల్లి నర్సింహులు, ప్రధాన కార్యదర్శి మీసాల స్వామి, కోశాధికారి కొత్తపెల్లి దశరథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడకంటి కిష్టయ్య, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి నర్సింహులు, జిల్లా ప్రచురణ, కార్యదర్శి నరేందర్, బేల మండల ప్రధాన కార్యదర్శి మహేందర్, కుల పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

రేపు నిర్మల్ పట్టణ బంద్‌కు పిలుపు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 12: బంగ్లాదేశ్‌లో హిందువులపై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. వర్తకులు, వ్యాపారులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని కోరారు. ఇప్పటికే మంగళవారం ప్రైవేట్ విద్యాసంస్థలు పాఠశాలలకు సెలవును ప్రకటించాయి.

డిపాజిట్ లేకుండా అద్దె బస్సులు

ఎదులాపురం, ఆగస్టు 12: శుభకార్యాలకు, విహార యాత్రలకు ఎలాంటి డిపాజిట్ లేకుండా ఆర్టీసీ బస్సులను అప్‌డేట్ ఇవ్వడం జరుగుతుంనది ఏడీసీ ఎన్ శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఠాకూర్ హోటల్ బస్టాప్ వద్ద ప్రయాణికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బుకింగ్ చేసుకున్న వారికి 10శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మోటర్ బైక్ నడపేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. హెవీ మోటర్ డ్రైవింగ్ శిక్షణ తరగతుల గురించి యువకులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏడీసీ లక్ష్మణ్, విలేజ్, బస్ ఆఫీసర్ సతీశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

ఎదులాపురం, ఆగస్టు 12 : మావలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుని వరంగల్ జిల్లా తాడ్వాయి ఎస్ఐగా విధులు చేపడుతున్న పూర్వ విద్యార్థి ననిగంటి శ్రీకాంత్ రెడ్డి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌బుక్స్, పరీక్షప్యాడ్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఆయనపే పాఠశాల సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థి అట్ల దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో మరింత రాణించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 12 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ జానకి షర్మిల సూచించారు. బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో బాలికల విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న బత్తుల లక్ష్మి కుమార్తె బత్తుల అశ్విని 37–40 కేజీల విభాగంలో వెండి పతకం సాధించింది. సోమవారం అశ్వినిని కార్యాలయంలో ఎస్పీ జానకి షర్మిల అభినందించారు. ఢిల్లీలో ఈ నెల 30వ తేదీన జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. జిల్లా పోలీసు విభాగం తరపున ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన రిమ్స్ ప్యానెల్ న్యాయవాది

ఎదులాపురం, ఆగస్టు 12 : ఇటీవల రిమ్స్ ప్యానల్ న్యాయవాదిగా జొండలే అజయ్ కుమార్ నియమితులయ్యారు. సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కలిసిన వారిలో న్యాయవాదులు ఉన్నారు.

విద్యావాలంటీర్లను నియమించాలి

భైంసా, ఆగస్టు 12 : ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో విద్యావాలంటీర్లను నియమించాలని తపస్ జిల్లా గౌరవాధ్యక్షుడు రాజేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీల తర్వాత చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిన కారణంగా ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులు చదువు నష్టపోకుండా విద్యావాలంటీర్లను నియమించాలన్నారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ చొరవ తీసుకొని విద్యావాలంటీర్ల నియమకానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తున్న వైద్యులు

ఎదులాపురం, ఆగస్టు 12 : ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు జిల్లా వైద్యారోగ్య అధికారి ఎం గజానన్ అన్నారు. అంతర్జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆదిలాబాద్‌లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యార్థులకు హెచ్ఐవీ, ఎయిడ్స్, రక్తదానం, సుఖవ్యాధులు, టీబీ వ్యాధులపై అవగాహన కల్పించారు. 2కె ,5కె పరుగు, క్విజ్, డ్రామా, రీల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం హెచ్ఐవీ నివారణ కొరకు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమములో జిల్లా మలేరియ నివారణ అధికారి, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం శ్రీధర్, మాస్ మీడియా అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా ఎయిడ్స్, నివారణ విభాగం ప్రోగ్రాం మేనేజర్ నాగరాజు, పర్యవేక్షకులు అనిల్ కుమార్, సతీశ్, రాజశేఖర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భానురేఖ, సరిత, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్‌సీసీ కోఆర్డినేటర్స్, టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

అఖరీ సఫర్ వాహనం అందుబాటులోకి తీసుకురావాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి సాజిదొద్దీన్

ఎదులాపురం, ఆగస్టు 12: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముంజూరైన అఖరీ సఫర్ (అంతిమయాత్ర) వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి సయ్యద్ సాజిదొద్దీన్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వాహనం అందుబాటులోకి తీసుకురావడం వల్ల పార్థివదేహాలను తీసుకుపోవడానికి ఎంతో ఉపయోగం చేకూరుతుందన్నారు. వాహనం వచ్చేలా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే సలీం, నాయకులు సయ్యద్ ముజాహిద్ షా, సాహర్ పాషా ఉన్నారు.

శభాష్ శుభాంగి

ఎదులాపురం, ఆగస్టు 12: ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్సెస్ ఆదిలాబాద్‌కు చెందిన బీజడ్‌సీ విద్యార్థిని శుభాంగి అగర్వాల్ సీపీగేట్ పీజీ ఫలితాల్లో ఏకంగా ఏడు సబ్జెక్టుల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించింది. రాసిన ప్రతి సబ్జెక్టులో ర్యాంకు తెచ్చుకుని అందరితో శభాష్ శుభాంగి అనిపించుకున్నది. సోమవారం కళాశాలలో అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు. శుభాంగిని తండ్రి మనీశ్ చంద్ర అగర్వాల్‌ను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జగ్రామ్ అంతర్వేది, అధ్యాపకులు సన్మానించారు

కబ్జాకు గురువుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

నార్నూర్, ఆగస్టు 12 : కబ్జాకు గురువుతున్న ప్రభుత్వ భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారుల పట్టించుకోవడం లేదని ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నైతం బాలు అన్నారు. సోమవారం నార్నూర్‌లోని కుమ్రం భీం కాంప్లెక్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజనేతరులు మండల కేంద్రంలోని జిన్‌గూడ సమీపంలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని మొరం తవ్వకాలు చేపడుతున్నారని ఆరోపించారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహించరడం గమనార్హం. రెవెన్యూశాఖ అధికారులు స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైన రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిలా ప్రధాన కార్యదర్శి సెడ్మాకి రామారావు, కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు మడావి మనోహర్, జిల్లా గౌరవాధ్యక్షుడు మెస్రం శేకు, గణపతి, మండలాధ్యక్షుడు పూసం ఇస్రూ, ప్రధాన కార్యదర్శి ఆర్కా గోవింద్, నాయకులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ఘనంగా నిర్వహించాలి

భైంసా: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఆగస్టు 12: హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ముథోల్ నియోజకవర్గ మంతటా ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. సోమవారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జాతీయ జెండాలను పంపిణీ చేసి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధు